సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 7-4-2026 పేజీలు : 6



# తెలంగాణ రైజింగ్ 2045

# లక్ష్యాలకు వ్యవసాయం కీలకం

5 లో..

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్

సంగారెడ్డి, ఏప్రిల్ 6, 2026:

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లు గా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లా లోని పటాన్చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్‌గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు .



4 లో..

# ఆడపిల్ల పుట్టిందని భార్యను వద్దంటున్న ప్రబుద్ధుడు

### - అదనపు కట్న వేధింపులు

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 06 :** ఆడపిల్ల పుట్టిందని భార్యను కాపురానికి వద్దంటున్న ప్రబుద్ధు డు. ఈ విషయంపై మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఎస్పీకి పిర్యాదు చేసిన మహిళ మెదక్ జిల్లా పరిధిలో ఒక వివాహిత మహిళ అదనపు కట్న వేధింపులు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయించిన ఘటన వెలుగులోకి వచ్చింది.

# మెదక్ బంద్ విజయవంతం..

## పట్టణంలో భారీ ర్యాలీ

### హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెదక్ పట్టణ బంద్ విజయవంతం

4 లో..

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06:** హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెదక్ పట్టణ బంద్ విజయవంతం అయింది. మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం, మంబోజి పల్లి హనుమాన్ దేవాలయం పరిశుభ్రం,ఆవుల పల్లి ఆలయాల పై జరిగిన దాడులకు నిరసనగా మెదక్ బంద్ కు పిలుపునిచ్చారు. పట్టణ బంద్ కు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు, పెట్రోల్ బంక్ లు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.



## పేద రైతుల భూమి కాజేస్తున్న

# బడా పెత్తందారులు

### -దరఖాస్తు చేసిన రైతులను పట్టించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టర్

### -రాష్ట్ర ఉన్నత అధికారాల ప్రోత్సాహం తో ా రైతుల పై నిర్లక్ష వైఖరి

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం వనంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 57 లో గల 24 ఎకరాలు 26 గుంటల పట్టా భూమి, ా సామాజిక వర్గానికి చెందిన లంబాడి వంశస్థుల భూమి తాత ముత్తాతల నుండి సాగు చేస్తూ జొన్న, కుసుమ, కంది మొదలైన పంటలు పండించి కొంటున్నారు. ఈ



పట్టా భూమి దాదాపు 56 మంది చిన్న రైతుల పేరు మీద ఉంది,

మిగతా 3లో...

# కడుపు ఉబ్బరాన్ని (గ్యాస్) ను వెంటనే తొలగించే దివ్య ఔషధం సోంపు వెలకట్టలేని ని లాభాలు

**- అధిక మోతాదులో సేవి తీసుకోవడం మంచిది కాదు- పెళ్లి సందడిలో సోంపు తాంబూలం గా స్వీకరణ**

**-చిన్నపిల్లలకు దీని యొక్క రసం దివ్య ఔషధం -నారాయణఖేడ్ నియోజకవర్గం లో సబ్సిడీ పంటగా ఎక్కువగా సోంపు ను పండిస్తున్న రైతులు**





**కల్హే ర్. 6.ఏప్రిల్. ప్రజా జ్యోతి:**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కొన్ని మండలాలలో ప్రత్యేక సబ్సిడీ పంటల కింద సోంపు పంటను రైతులు పండిస్తున్నారు ప్రత్యేకంగా కంగ్టి.నారాయణఖేడ్ నాగలిగిద్దా. మనూరు. న్యాల్కల్. కల్హే ర్. మండలం లోని కొన్ని ప్రాంతాలలో సోంపు పంటను అధిక మొత్తంలో రైతుల పండిస్తుంటారు. శాస్త్రీయ పద్ధతిలో పండించడానికి అలవాటు లేని రైతులకు కొన్ని సలహాలు సూచన కొరకు ముందుండి వ్యవసాయ అధికారులు వారికి తగిన శిక్ష ఇవ్వాలని.కానీ లాభాలు తక్కువ నష్టాలు ఎక్కువ అన్నారు వారి రైతులకు సోంపు పంట పండించే విధానంపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ అధికారులచే వారికి తగిన సరి అయిన శిక్షణ మరియు అవగాహన ఏ సమయంలో ఎప్పుడు సోంపు పంటను పండించే విధి విధానాలపై వారికి పూర్తి సహాయ సహకారాలు అందించడానికి స్థానిక వ్యవసాయ అధికారులు ముందుండి సోమపండపై పూర్తి అవగాహన మరియు శిక్షణ ఇవ్వడం మంచిది దాని వలన రైతులు మన రాష్ట్రంలోని ఎక్కువగా సోంపు పంటను పండించడానికి వీలవుతుంది దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించడం మంచిదని వ్యవసాయ రైతులు కోరుకుంటున్నారు. సోంపు గురించి ఈ నిజాలు తెలిస్తే నోరెళ్లబెడతారు.. అన్నం తిన్న తర్వాత ఎందుకు తినాలంటే..?స్, ఉబ్బరానికి చెక్: భారీ భోజనం చేసినప్పుడు మన జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. ఆ సమయంలో సోంపు గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. డాక్టర్ సేథి ప్రకారం..సోంపులో అనెథోల్, ఫెంచోన్, ఎస్ట్రాగోల్ వంటి ముఖ్యమైన నూనెలు ఉంటాయి. ఇవి కడుపులోని గ్యాస్‌ను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఇవి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి.సహజమైన మౌత్ ఫ్రెషనర్: నోటి శుభ్రత విషయంలో సోంపు గింజలు ఒక సహజ సిద్ధమైన ఔషధం. వీటిని నమలడం వల్ల నోటిలో లాలాజల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది నోటిలోని హానికర బ్యాక్టీరియాను తొలగించడమే కాకుండా చిగుళ్ల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సోంపులోని సుగంధ తైలాలు మీ శ్వాసను రోజంతా తాజాగా ఉంచుతాయి.ప్రేగులకు ఉపశమనం: చాలామందికి తిన్న వెంటనే కడుపులో అసౌకర్యంగా లేదా తిమ్మిర్లు వచ్చినట్లు అనిపిస్తుంది. సోంపు గింజలకు యాంటిస్పాస్మోడిక్ గుణాలు ఉన్నాయి. అంటే, ఇవి ప్రేగులలోని కండరాలను సడలించి, ఆహారం సులభంగా ముందుకు కదిలేలా చేస్తాయి. దీనివల్ల జీర్ణరసాల స్రావం పెరిగి, మనం తిన్న ఆహారం త్వరగా విచ్ఛిన్నం అవుతుంది.బరువు తగ్గడంలో కూడా సహాయం: సోంపు గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేయడంలో తోడ్పడుతుంది. భోజనం తర్వాత సోంపు తీసుకోవడం వల్ల అనవసరమైన ఆకలి కలగదు, తద్వారా అతిగా తినడాన్ని నియంత్రించవచ్చు. ఇది పరోక్షంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా మేలు చేస్తుంది.డాక్టర్ సలహా ఏంటంటే?: ప్రతిరోజూ భోజనం ముగిసిన తర్వాత ఒక టీస్పూన్ సోంపు గింజలను బాగా నమిలి తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. సోంపును నేరుగా నమలడం శ్రేయస్కరం. కావాలంటే కొంచెం పటిక బెల్లం కలుపుకోవచ్చు, కానీ చక్కెర కోటింగ్ ఉన్న సోంపు కంటే సహజమైన గింజలే ఆరోగ్యానికి మంచివి. ఒకవేళ గింజలు నమలడం ఇష్టం లేని వారు, సోంపును నీటిలో మరిగించి సోంపు టీ లాగా కూడా తీసుకోవచ్చు... ప్రతి ఒక్క రైతు సోంపు పండించే అధిక లాభాలను అభివృద్ధి చెందాలని కోరుచున్నారు.



# గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం

**రాయికోడ్ ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కుస్నూర్ మరియు షాపూర్ గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 181 పశువులకు టీకాలు అందించారు.పశువుల ఆరోగ్యం రక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గాలి కుంటు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఈ టీకాలు ముఖ్యమని అధికారులు తెలిపారు.రైతులకు పశువుల సంరక్షణపై సూచనలు కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోడా. పీజీఎస్ పాండియన్,గని ఓఎస్,దేవిదాస్ ( వి ఏ ),శ్రీకాంత్ ( ఎల్ ఎస్ ఏ ),బాబయ్య (గోపాలమిత్ర) పాల్గొని టీకాలు అందించారు.



# చెరుకు రసం వల్ల లాభాలు

**-- ఎందుకు తాగాలి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 6:**

వేసవి ఎండలు మండిపోతున్న వేళ శరీరానికి చల్లదనం ఇవ్వడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడే సహజ పానీయం చెరుకు రసం. రుచిగా ఉండే ఈ పానీయం మన ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ సులభంగా లభించే చెరుకు రసం కేవలం దాహం తీర్చడమే కాదు, శరీరానికి అవసరమైన పోషకాలు కూడా అందిస్తుంది. సహజంగా లభించే, రుచికరమైన చెరుకు రసం వేసవిలో ఆరోగ్యానికి మంచి మిత్రం. సరైన పరిమాణంలో తీసుకుంటే శరీరానికి శక్తి, చల్లదనం రెండింటినీ ఇస్తుంది.చెరుకు రసం లో నిమ్మకాయ, అల్లం కలపడం రుచి కోసమే కాదు. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా చేస్తారు. ఎందుకంటే ఈ మూడు కలిసినప్పుడు శరీరానికి మరింత లాభం ఉంటుంది. **ఎందుకు చెరుకు రసం తాగాలి** :తక్షణ శక్తిచెరుకు రసంలో సహజ చక్కెరలు ఉండటం వల్ల వెంటనే శక్తిని ఇస్తుంది. అలసట, నీరసం ఉన్నప్పుడు వెంటనే ఉపశమనం కలుగుతుంది. డీహైడ్రేషన్ నివారణ వేసవిలో నీరు తక్కువగా తీసుకుంటే శరీరం డీహైడ్రేట్ అవుతుంది. చెరుకు రసం తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. జీర్ణశక్తి మెరుగుదల చెరుకు రసం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. కాలేయానికి మేలుకాలేయాన్ని శుభ్రపరచడంలో చెరుకు రసం సహాయపడుతుంది. జాండిస్ ఉన్నవారికి కూడా ఇది ఉపయోగకరంగా భావిస్తారు. చర్మానికి కాంతి చెరుకు రసం శరీరంలో టాక్సిన్స్‌ను తొలగించి చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. మూత్ర సమస్యలకు ఉపశమనం మూత్ర సంబంధిత సమస్యలను తగ్గించడంలో చెరుకు రసం ఉపయోగపడుతుంది. **నిమ్మకాయ ఎందుకు కలుపుతారు:** విటమిన్ సి పెరుగుతుంది. ఇమ్యూనిటీ (రోగనిరోధక శక్తి) బలపడుతుంది. డిటాక్స్ ప్రభావం శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది.రుచి పెరుగుతుంది. చెరుకు రసం తీపి ఎక్కువగా ఉంటే, నిమ్మకాయ తేలికపాటి పులుపుతో బలాన్స్ చేస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. **అల్లం ఎందుకు కలుపుతారు** :జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గిస్తాయి. అలసట తగ్గిస్తుంది. శరీరానికి తక్షణ శక్తి ఇస్తుంది.సూక్ష్మజీవులపై ప్రభావం అల్లంలో యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. వాంతులు, మలబద్ధకం తగ్గిస్తాయి. **ఈ మూడు కలిపితే వచ్చే లాభాలు:** శరీరానికి తక్షణ ఎనర్జీ చల్లదనంమరియు ఫ్రెష్ ఫీలింగ్‌జీర్ణక్రియ బాగా జరుగుతుంది.వేసవిలో డీహైడ్రేషన్ తగ్గుతుంది.ఇమ్యూనిటీ పెరుగుతుంది. **జాగ్రత్తలు** :ఎప్పుడూ శుభ్రంగా తయారు చేసిన చెరుకు రసం మాత్రమే తాగాలి. డయాబెటిస్ ఉన్నవారు అధికంగా తాగకూడదు పరిమితంగా తీసుకోవాలి.



## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి

**కల్హేర్. 6.ఏప్రిల్. ప్రజా. జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోనిమండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను డీసీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, సర్పంచ్ కోడి గంగారంతో కలిసి ప్రారంభించారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. బూరుగుల పోచయ్య. ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ యువ నాయకుడు అలాగే నాగరాజ్ ప్రతినిధులు పాల్గొని లబ్దిదారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని. అరత అర్హత ఉండి ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వం అండగా నిలబడి వాడికి కూడా సహకరిస్తుందని భరోసా కల్పించారు కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుంచి ప్రతి ఒక్కరికి అన్ని రకముల సహాయ సహకారాలు అందించడానికి ముందుకు ఉంటుందని తెలిపారు.



## సీఎం సహాయ నిధితో పేదలకు మేలు

**-మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు**

**అందోలు, ఏప్రిల్06, (ప్రజాజ్యోతి):**సీఎం సహాయ నిధితో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు అన్నారు. సోమవారం అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన బండిమీది వెంకటేశంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిదధి ఆర్థిక సాయం ఎంతో సహాయకారిగా ఉంటుందని అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు 13వ వార్డుకు చెందిన బండి వెంకటేశంకు సీఎం సహాయనిది చెక్కును ఈరోజు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధులు బండి వెంకటేశం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## రేషన్ షాపుల్లో అధికారుల తనిఖీలు

**-వెల్దుర్తి తహసిల్దార్ టి శ్రీనివాస్ చారి**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06:**జిల్లా కలెక్టర్ మెదక్ మరియు తూప్రాన్ ఆర్డీవో ఆదేశాల మేరకు సోమవారం వెల్దుర్తి పట్టణంలోని చౌక ధరల దుకాణం నం.1720009పై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలకు నేతృత్వం వహించిన తహసిల్దార్ శ్రీనివాస్ స్టాక్ పరిస్థితులను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేయగా, రాబోయే మూడు నెలలకు సరిపడా బియ్యం ఉండాల్సిన చోట కేవలం 200 బస్తాలు (100 క్వింటాళ్లు) మాత్రమే అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. మిగతా బియ్యం మెదక్ నుండి రావాల్సి ఉందని, సంబంధిత డీలర్ వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా సక్రమంగా జరగాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్‌ను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశిస్తూ, ప్రభుత్వ బియ్యం ఎక్కడైనా మళ్లింపు జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల మరణించిన కుటుంబాలకు పరామర్శించిన పి.చంద్రశేఖర్ రెడ్డి..



**కల్హే ర్.6.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ సీనియర్ నాయకులు మొహమ్మద్ షబ్బీర్ల ఇటీవల కాలంలో అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. వారి కుటుంబానికి పరామర్శించారు అన్ని రకాల ఆదుకుంటామని భార్యాపిల్లలకు భరోసా ఇచ్చారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రతి కార్యకర్త వెంట కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటుందని. మొహమ్మద్ షబ్బీర్ దాదాపు 50 సంవత్సరాలు నుంచి నేనంటే కాంగ్రెస్ కాంగ్రెస్ ఉంటే నేను ఉన్నట్టు ఉన్న వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని తెలిపారు. అలాగే కల్హే ర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ మౌలానా ఇటీవల కాలంలో మరణించారు అతని కుటుంబానికి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుమారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి వెనువెంట ఉంటామని తెలిపారు. పి చంద్రశేఖర్ రెడ్డి వెంట స్థానిక సర్పంచ్ కోడి గంగారాం ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ మరియు సీనియర్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ బూరుగుల్ల పోచయ్య కార్యకర్తలు. దళిత యువనేత గైని దేవదాస్. మహమ్మద్ చాంద్ పాషా. పార్టీకి చెందిన తదితర నాయకులు పాల్గొన్నారు.



## పేద రైతుల భూమి కాజేస్తున్న బడా పెత్తందారులు

**-దరఖాస్తు చేసిన రైతులను పట్టించుకోని సంగారెడ్డి జిల్లా కలెక్టర్**

**-రాష్ట్ర ఉన్నత అధికారాల ప్రోత్సాహం తో గిరి రైతుల పై నిర్లక్ష వైఖరి**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం వనంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 57 లో గల 24 ఎకరాలు 26 గుంటల పట్టా భూమి, గిరి సామాజిక వర్గానికి చెందిన లంబాడి వంశస్థుల భూమి తాత ముత్తాతల నుండి సాగు చేస్తూ జొన్న, కుసుమ, కంది మొదలైన పంటలు పండించి కొంటున్నారు. ఈ పట్టా భూమి దాదాపు 56 మంది చిన్న రైతుల పేరు మీద ఉంది, ఈ భూమి పై కన్నేసిన బడా పెత్తందారు వెంకటేశ్వర్ రావు, ఈ భూమి పక్కన తనకు ఉన్న వంద పైచిలుకు భూమి కి అనుకోని ఉన్న ఈ చిన్న గిరి రైతుల భూమి పై కన్ను పడి తమిళనాడు మాజీ గవర్నర్ పీస్ రామ్ మోహన్ రావు మా మేన మామ అని, డీజీపీ వాళ్ల చుట్టం అని, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ బంధువు అని చెప్పి ఈ చిన్న రైతుల భూమి కబ్జా చెయ్యడానికి చూస్తున్నారు అని రైతుల ఆవేదన చెందుతున్నారు.రైతులు బాధ చెప్పడానికి అని కలెక్టర్ ఆఫీస్ కి వస్తె, నిర్లక్ష్యంతో వ్యవహరించిన కలెక్టర్.గిరిజన రైతులు తమ బాధను చెప్పడానికి ఏమి చెయ్యాలో అర్ధం కాక మీడియా నీ ఆశ్రయించడం జరిగింది.లంబాడి రైతులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసి మా తాతలు నుండి సంక్రమించిన భూమిని కాపాడాలి అని కోరినారు.రాష్ట్ర లంబాడి హక్కుల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ మా లంబాడీల పట్టా భూమిని ఎవరైనా కాజయ్యడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు అని అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో గిరి లను ఏకం చేసి ఉద్యమిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోజ్యానాయక్ తండా రైతులు బోజ్యానాయక్, మాజీ గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్, గణేష్, దేవుల, రమేష్, శంకర్ నాయక్ , జీవులు, శక్రియ మొదలగు రైతులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపిదే అధికారం

**-వట్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్-పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ**




**అందోలు, ఏప్రిల్06, (ప్రజాజ్యోతి):** వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీదే అధికారమని వట్టిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు. ఏప్రిల్6 భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వట్పల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనసంఘ్ గా ప్రారంభమైనటువంటి పార్టీ అంచలంచలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీగా అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద పార్టీగా అవతరించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. ఈ శుభ సందర్భంగా పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ స్వామి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బిజెవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లొల్ల అరవింద్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ అనిల్ కుమార్, మండల జనరల్ సెక్రెటరీ యాదయ్య, మండల ఉపాధ్యక్షులు యాదగౌడ్, వెంకట్రావు, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ సంగమేశ్వర్, సీనియర్ నాయకులు విట్టల్ రావు, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టిందని భార్యను వద్దంటున్న ప్రబుద్ధుడు

## -అదనపు కట్న వేధింపులు



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 06 :**
ఆడపిల్ల పుట్టిందని భార్యను కాపురానికి వద్దంటున్న ప్రబుద్ధ డు. ఈ విషయంపై మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఎస్పీకి పిర్యాదు చేసిన మహిళ మెదక్ జిల్లా పరిధిలో ఒక వివాహిత మహిళ అదనపు కట్న వేధింపులు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, మామిండ్ల సురభి అనే మహిళకు 2023 ఫిబ్రవరి 1న బోయిన్ పల్లి లోని చందన గార్డెన్స్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో మామిండ్ల రాహుల్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో సుమారు 15 లక్షల రూపాయల నగదు, బంగారం మరియు ఇతరసామాగ్రిని కట్నంగా ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. వివాహం జరిగిన మూడు నెలల తరువాత నుంచే అదనపు కట్నం కోసం భర్త రాహుల్, అతని తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు వేధింపులకు గురి చేసినట్లు సురభి ఆరోపించారు. అంతేకాకుండా, తన జీతం నుండి ప్రతి నెల రూ. 25,000 ఇచ్చినా కూడా వేధింపులు ఆగలేదని తెలిపింది. ఇటీవల తనకు ఆడపిల్ల పుట్టిందని సాకుగా చూపుతూ తనను ఇంటి నుంచి బయటకు పంపించారని బాధితురాలు తెలిపింది. ప్రస్తుతం ఆమె తన చిన్నారితో కలిసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ పెద్దలు మధ్యవర్తిత్వం చేసినా కూడా సమస్య పరిష్కారం కాలేదని సమాచారం. ఈ ఘటనపై అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# మెదక్ బంద్ విజయవంతం- పట్టణంలో భారీ ర్యాలీ

## హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెదక్ పట్టణ బంద్ విజయవంతం అయింది





**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06:**
హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెదక్ పట్టణ బంద్ విజయవంతం అయింది. మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం, మంబోజి పల్లి హనుమాన్ దేవాలయం పరిశుభ్రం,ఆవుల పల్లి ఆలయాల పై జరిగిన దాడులకు నిరసనగా మెదక్ బంద్ కు పిలుపునిచ్చారు. పట్టణ బంద్ కు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు, పెట్రోల్ బంక్ లు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఉదయం నుంచే షాపులు మూసి ఉన్నాయి. హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా యువత, హనుమాన్ మాల దారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. మెదక్ పట్టణంలో పలు వీధుల్లో తిరుగుతూ వెళ్ళిన ర్యాలీ మంబోజి పల్లి వరకు సాగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం, బీ జే వై ఎం అధ్యక్షుడు సతీష్ లు మాట్లాడుతూ ఇటీవల హిందూ దేవాలయం పై దాడులు పెరగడం పై ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా దాడులు వేస్తున్నారని, ఇలాంటివి ఆపకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆలయాలను అపవిత్రం చేసి దాడులు చేసిన వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మళ్ళీ జిల్లాలో దేవాలయాల పై దాడులు సాగితే ఊరుకోమని చెప్పారు. ఈ ఆందోళనలో హిందూ సంఘాలతో పాటు వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేటి సాంకేతికతే భవిష్యత్తుకు ఆధారంగా

## - జీఈ వెర్నోవా సీనియర్ ఇంజనీర్ డా.బాలకృష్ణ- బి.వి.రాజు కళాశాలలో అంతర్జాతీయ సదస్సు




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
నర్సాపూర్ సమీపంలోనే బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో 'ఈటి ఉత్సవ్-2026' అంతర్జాతీయ సదస్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 'సస్టైనబిలిటీ, ఆటోనమస్ వాహనాల సాంకేతికత' అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సుకు దేశవిదేశాల నుండి నిపుణులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఈ వెర్నోవా సీనియర్ ఇంజనీర్ డా. బాలకృష్ణ మాట్లాడుతూ.. స్మార్ట్ గ్రిడ్లు, ఏఐఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతలతోనే విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమన్నారు. ఇండోనేషియా ప్రొఫెసర్ డా. అలీషియా ఆన్‌లైన్ ద్వారా ప్రసంగిస్తూ క్లీన్ ఎనర్జీ ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సదస్సు చైర్ పర్సన్ డా. కె. రాయుడు, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06:** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ గంగరాజుకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా టోల్ గేట్ వద్ద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక లారీని ఆపి చెక్ చేయగా, అందులో ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ కు సంబంధించిన బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆ లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి, మరింత విచారణ ప్రారంభించారు. లారీ డ్రైవర్‌ను ప్రశ్నించగా, హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నట్లు వెల్లడించాడు. డ్రైవర్ జయవీర్, మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పట్టుబడ్డ లారీలో సుమారు 30 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించి, బియ్యం మూలం మరియు రవాణా చట్టబద్ధతపై పరిశీలన కొనసాగుతోంది. ఈ కేసులో ఎవరెవరు పాల్గొన్నారు, ఎక్కడి నుంచి ఎలా తరలించారు, అన్న దానిపై పోలీసులు లోతైన విచారణ జరుపుతున్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రేగోడు ప్రజా జ్యోతి (ఏప్రిల్ 6):**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల లక్కపల్లి రాధాకృష్ణ చారి, ఉప కార్యదర్శి నరసింహ చారి సర్జన వీరన్న, ఆర్ ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు ఉప్పరి శివకుమార్ ,మర్పల్లి గ్రామ అధ్యక్షులు మున్నూరు దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామున నుండే నిజాంపేట్ వైన్స్ నుండి మద్యం తరలింపు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 6:**
నిజాంపేట్ మండల కేంద్రంలోని ఫుల్ 2 వైన్స్ నుండి ప్రతీ రోజు తెల్లవారుజామున నుండే మద్యం తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతీ రోజు తెల్లవారుజాము 6 గంటలకే ఆటోలలో మద్యం కాటన్ లను తరలిస్తున్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులే బహిరంగశీగా చెబుతున్నారు. అధికారులకు ఏమీ చేయలేరు. బెల్టుషాపులకు మద్యం తరలించకుంటే టార్గెట్లు ఎలా పూర్తి చేస్తామని చెబుతున్నారు. బెల్టుషాపులకు మద్యం తరలింపు అడ్డుకట్ట వేయాలంటే సంబంధిత అధికారులు తక్షణమే దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఇటువంటి అక్రమాలు మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి నర్సిగల్ల నరేష్



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తూప్రాన్ మండలం మాచన్‌పల్లి గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో సోమవారం బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి నర్సిగల్ల నరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రాజకీయ పార్టీగా బీజేపీ ఎదిగిందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పి స్వామిగౌడ్, ఉపాధ్యక్షులు ఎస్ బాల్‌రాజు, శంకర్‌గౌడ్, రాము గౌడ్, మల్లేష్, మధు, నవీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో డ్రైవర్‌కు పది వేల జరిమానా

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06: తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న డీసీఎం డ్రైవర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఏకనాథ్ సెజు అనే వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన ఎస్సై గంగరాజు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత అతడిని మెదక్ కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ స్పందించి రూ. 10,000 జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడపడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి స్పష్టంచేసింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని, అందరూ బాధ్యతగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు.




## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

## బాధిత కుటుంబానికి పరామర్శ

### ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి

నర్సాపూర్/శివంపేట (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన అల్లం నర్సింహులు (44) ఆదివారం పొలం వద్ద ప్రమాదవశాత్తు గట్టు పై పడి తలకు తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం నర్సాపూర్, అనంతరం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కాగా విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఏఐటీయూసీ లేబర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షపతి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుడికి సంబంధించిన పత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు, కూలీలు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణిస్తే లేబర్ కార్డు ద్వారా సుమారు 2 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందని వివరించారు.



## అందోలులో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అందోలు, ఏప్రిల్06, (ప్రజాజ్యోతి): అందోలు మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రశాంత్ ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్కర్ పావని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సుమారు 400 మందికి అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం ఇంచార్జి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తమ గ్రామంలో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువత, మహిళలు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని సుపరిపాలన భాజపా తోనే సాధ్యమని యావత్తు తెలంగాణ విశ్వసిస్తుందని త్వరలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టిగా కృషి చేస్తే పార్టీ క్షేత్రస్థాయిలో పటిష్టంగా మారుతుందని ఆ దిశగా తమ ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథం, శివశంకర్, మహేష్కర్ సుమన్, భూమయ్య, యాదగిరి, ఖలీల్, బూత అధ్యక్షులు శ్రీకాంత్, వార్డు మెంబర్ ప్రశాంత్, రాజు, అజయ్ కుమార్, రమేష్, అనిల్ కుమార్, నరేష్, వినయ్, క్రిష్ణ, శ్రీను, లడ్డు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ;సంగారెడ్డి, ఏప్రిల్ 6, 2026: ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లు గా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లా లోని పటాన్చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్‌గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు . ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ ,వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొ న్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటలమార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు . రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు . అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు ,టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ×జ=×ూాు డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు , వాలంటీర్లు పాల్గొన్నారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6:** కొడిపల్లి మండలం, వెల్మకన్న గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్మకన్నతో పాటు రాజిపేట్, ముట్రాజ్‌పల్లి తునికి, బుజరంపేట్, కుకుట్లపల్లి, తిమ్మాపూర్, బురుగడ్డ, దేవులపల్లి, కొట్టాల, సలావత్‌పూర్ గ్రామాల్లోని బూత్‌లలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాకేష్, మాణిక్య అశోక్, బాల్ లింగం, చాకలి సాయిలు, చాకలి బిక్షపతి, మాజీ సర్పంచ్



గంగా గౌడ్, మధు, అఖిల్, ఊరడి మహేష్, కొన్యాల ప్రకాశ్, వనమాల నర్సింలు, జంగిటి వెంకటేష్, చాకలి వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొర్రూరు, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ):** భారతీయ జనతాపార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరు రూరల్ మండలం అమ్మాపురం గ్రామంలో సోమవారం బీజేపీ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మతా మానవతా వాదం,అంత్యోదయ సిద్ధాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష,అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతీ ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వాజ్ పాయ్, అద్వానీ



ల చేతిలో పురుడోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోడీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో దేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి కృషి చేస్తోందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్,కార్యక్రమ కన్వనర్ ఊర కేశవ్, వార్డు మెంబర్స్ గంధం యాకమ్మ,పురాణపు బూబా మహేష్,సిరిపాటి స్వామి, కడెం పాండు, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి మహేష్,ఆకాశ్, గురుస్వామి, భద్రయ్య,లాలయ్య, సైదులు ప్రభాకర్, యాదమ్మ,సాయి గణేష్,వెంకన్న మహేందర్, గట్టు సుమలత, కిన్నెర నాగేష్, కిన్నెర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:** లి మహబూబాబాద్ జిల్లా బయ్యారం, మండల కేంద్రంలో సొసైటి అధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే..లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట మండలంలోని 80 మంది లబ్ధిదారులకు 23లక్షల 16వేల రుపాయాల చెక్కులు ఎమ్మెల్యే , సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ చేతుల మీదుగా అందచేత.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూలిరైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుంది-రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదు.మన ఇల్లందు నియోజకవర్గంలో



రైతులందరు మొక్కవరి సాగు ఎక్కువగా చేస్తారు..రైతులను దృష్టిలో ఉంచుకోని రాష్ట్రంలోనే మొట్టమొదట మన ఇల్లందు నియోజకవర్గంలోనేకొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం...గత పాలకులు వరి వెస్తే ఉరే అన్న సందర్భం కాని మన ప్రజా ప్రభుత్వం లో సన్నవడ్లకు గిట్టు బాటు ధరతో పాటు,క్వింటాకు 500 రుపాయల బోనస్ ఇస్తున్నాం.రైతు భరోసా ఇస్తున్నాం,వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు సబ్సిడిగా ఇస్తున్నాం...రైతులందరు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్మాకాలు జరపాలని .కోరారువారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి ఛైర్మెన్ బానోత్ రాంబాబు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి,రాజు,జెగ్గుతండాసర్పంచ్‌బొల్లిజయంతి,వెంకటకృష్ణ,,మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా రంజిత్,నాయక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మీ,నబయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జెగ్గుతండ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు శీలం సరోజ, బానోత్,అజయ్, సావిత్రి,మండ రేణుక, నందగిరి భద్రయ్య, తాటి జనార్ధన్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, కంచెర్ల సురేష్, సునీల్, తునికిపాటి క్రాంతి,ఆర్మీ సతీష్ వివిధ గ్రామపంచాయతీల సర్పంచ్ లు స్థానిక రైతాంగం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# తూప్రాన్ రైస్ గోదాంపై తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 06:** తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా రైస్ గోదాంను తనిఖీ చేసి పరిస్థితులను సమీక్షించారు. గోదాం నిర్వహణపై ఆరా తీస్తూ, ప్రజలకు రేషన్ బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు.గోదాం ఇన్‌చార్జ్‌కు కఠిన ఆదేశాలు జారీ చేస్తూ, మూడు నెలల కోటా బియ్యాన్ని వీలైనంత త్వరగా అన్ని రేషన్ దుకాణాలకు పంపిణీ చేయాలని సూచించారు. అలాగే స్టేజ్-2 కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని గోదాంలోకి బియ్యం సరఫరా వేగవంతం చేయాలని, రవాణాలో ఎలాంటి అంతరాయం లేకుండా తగినంత లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో సివిల్ సప్లైస్ డీఎంతో కూడా నేరుగా మాట్లాడి, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ స్పష్టం చేశారు.

# దేశిని కొమురయ్య అంతక్రియలు పాల్గొన్న ఎమ్మెల్యే

**బయ్యారం,,ఏప్రిల్ 6. ప్రజా జ్యోతి:**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశిని రాంబాబు తండ్రి దేశిని కొమరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి బాధితుడి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి అంత్యక్రియలో పాల్గొన్నారు.రాంబాబు కుటుంబానికి పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# పెద్ద వంగరలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్

**-ముద్దసాని పారిజాతసురేష్.**

**ప్రజాజ్యోతి పెద్దవంగర, ఏప్రిల్ 6:**పెద్ద వంగర మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ ప్రాంతంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు ముందస్తుగా బోరు బావిని ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి ఎదురుగా ఈ బోరు బావి తవ్వకం పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముద్దసాని పారిజాత సురేష్ గారు హాజరై పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎక్స్ రోడ్ ప్రాంతంలో పెరుగుతున్న నీటి ఎద్దడిని గుర్తించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ బోరు బావిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీటి సరఫరాలో ఎటువంటి లోటు రానీయకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపురం వినోద్, స్థానిక నాయకులు సురేష్ బాబు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి బోరు బావి వేయించిన నాయకత్వాన్ని స్థానికులు అభినందించారు.